నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 17, మార్చి 2024 పేజీలు - 8

# నేటి నుండి పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు

## ఎన్నికల అధికారి కలెక్టర్ దాసరి హరిచందన

నల్గోండ జిల్లా బ్యూరోః శనివారం నుండి పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని ఈ నెల 18న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, అలాగే పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు అనగా జూన్ 6, 2024 వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలు ప్రతి సోమవారం వినతులను సమర్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆమె విజప్తి చేశారు.

# యాదాద్రి ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా రెవెన్యూశాఖకు చెందిన స్పెషల్ అదనపు కలెక్టర్ హోదా కలిగిన అధికారిని నియమించడం ఈ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఇదే తొలిసారి.గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూశాఖ కు చెందిన ఆర్డీవో అధికారి గీతను ఈ ఆలయ ఈవోగా గత డిసెంబరు21 వరకు కొనసాగించారు. ప్రస్తుత పాలకులు ఆమె స్థానంలో దేవాదాయ శాఖకు చెందిన ఎం. రామకృష్ణారావు ను నియమించిన విషయం తెల్సిందే. ప్రభుత్వ ఆదేశాలతో ఆలయ ఈవో గా శనివారం నాడు బాధ్యతలను చేపట్టిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఈ ప్రాంతానికి సుపరిచితులే.భువనగిరి జిల్లా స్పెషల్ గ్రేడ్ అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఆయనను దేవాదాయ శాఖకు డిప్యుటేషన్ పై నియమిస్తూ,ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీచేసింది.సదరు ఉత్తర్వులతో యాదాద్రి ఆలయ ఈవో గా భాస్కర్ రావు శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు.క్షేత్రంలో కొనసాగుతున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో విశేష ఉత్సవాలు ఈనెల 17 ఎదుర్కోలు,18 కళ్యాణం, 19 రథోత్సవం న మొదలవుతాయి.ఆ ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.రెవెన్యూశాఖలో స్పెషల్ అదనపు కలెక్టర్‌గా భాస్కర్ రావు నల్గొండ,భువనగిరి జిల్లాలో విధులు నిర్వహించారు. గత డిసెంబర్21న ఆలయ ఈవోగా రామకృష్ణారావు పదవీభాధ్యతల్ని చేపట్టిన ఆయన తిరిగి దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి వెళ్లనున్నట్లు సమాచారం.ఈవో రామకృష్ణారావు ఆకస్మిక మార్పుకు కారణం ఈ నెల 11న సీఎం ఈ క్షేత్ర పర్యటనలో ఆశీర్వచనం పర్వంలోడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జరిగిన పొరపాటేనన్న చర్చ స్థానికంగా జరుగుతోంది.

# గోవర్ధనగిరి ధారి అలంకారములో యాదాద్రీశుడు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆరవ రోజు గోవర్ధనగిరిధారి అలంకారంలో తిరు వీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు యాదాద్రీ శుడు. ఆలయ తిరువీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు. ఈ సేవలో ఆలయ ఈవో, చైర్మన్ నర్సింహమూర్తితో పాటు ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 24,22,074.

# తాసీల్దార్ కార్యాలయం వద్ద రైతు ఆందోళన

## అవినీతి మయమైన తాసిల్దార్ కార్యాలయం

సంస్థాన్ నారాయణపురం(మేజర్‌న్యూస్)ః కష్టపడి నాలుగు ఏండ్ల క్రితం కోనుగోలు చేసిన ఫ్లాట్ ప్రైవేట్ పట్టానా లేక సీలింగ్ భూమి అని సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వమంనందుకు సంస్థాన్ నారాయణపురం తాసిల్దార్ రూ. 30 వేల లంచం డిమాండ్ చేశాడని కార్యాలయం ముందు రైతు నిరసనకు దిగాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వాయిళ్ళపల్లి గ్రామానికి చెందిన బంటు సైదులు అదే గ్రామానికి చెందిన నెల్లికంటి బాబు వద్ద సర్వే నెం 436/2 లో నాలుగు సంవత్సరాల క్రితం250 చ.గజల భూమిని కోనుగోలు చేశాడు. ఇటివలె రిజిస్ట్రేషన్ కోసం చౌటుప్పల్ సబ్-రిజిస్ట్రర్ కార్యాలయం వద్దకు వెళ్ళగా ఆన్‌లైన్‌లో సిలింగ్ భూమి అని చూపించడంతో రిజిస్ట్రర్ నారాయణపురం తహసీల్ధార్ కార్యాలయం నుండి ప్రైవేట్ పట్టానా లేక సీలింగ్ పట్టినా అని దృవికరించిన రిపోర్ట్ తీసుకోని వస్తే రిజిస్ట్రేషన్ చేస్తానాని చెప్పడంతో బాధితుడు తాసీల్ధార్ కార్యాలయంకు వెళ్ళగా అధికారులు సరైన సమాదానం చెప్పకుండా 15 రోజులు నుండి తిప్పుకుంటున్నారని బావి వద్ద వ్యవసాయ పనులు ఉన్నాయని ప్రతి రోజు అఫిస్ చూట్టు తిరగాలంటే ఇబ్బంది అవుతుందాని బ్రతిమిలడిన కూడా అధికారులు పట్టించుకోలేదాని రైతు వాపోయాడు. ఎమ్మెర్వో మధ్యవర్తి ద్వారా 30 వేల రూపాయలు లంచం ఇస్తే రిపోర్ట్ ఇస్తానాని చెప్పి పంపంచాడు. ఇప్పటికే పొలలు ఎండిపోయి పెట్టిన పెట్టుబడి రాక అవాస్తలు పడుతుంటే 30 వేల రూపాయల లంచం ఎక్కడి నుండి తీసుకోని రావాలని కార్యాలయం వద్ద అందోళన చేశాడు. అధికారులు పోలిసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారిస్తామని చెప్పి రైతును సముదాయించి అక్కడి నుండి తీసుకెళ్ళారు.

# మా ఇంటిని పూర్తిగా కూల్చే కుట్ర

## సీపీఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి ఆరోపణ





కోదాడ, మేజర్ న్యూస్ : మా ఇంటిని పూర్తిగా కూల్చేందుకు తహశీల్దార్ కుట్ర పన్నారని సీపీఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి ఆరోపించారు. జాతీయ రహదారి 365ఏ విస్తరణలో భాగంగా శాంతినగర్ గ్రామంలో ఇళ్ళు కోల్పోయే భాగాలను గతంలోనే అధికారులు మార్కింగ్ చేశారు. తన ఇంటికి మార్కింగ్ చేసిన వరకు తాను తొలగించే పనులు చేపట్టానని, అధికారులు మిగతా ఇళ్లపై దృష్టి పెట్టకుండా కేవలం తన ఇంటిపైనే పూర్తిగా ఫోకస్ పెట్టారని విమర్శించారు. మార్క్ చేసినవరకు తొలగిస్తే, మిగతా భాగం తనకు మిగులుతుందన్నారు. హడావుడిగా కూలిస్తే మిగతా భాగం కూడా నష్టపోతానని వాపోయారు. సీపీఐ నాయకుడిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు సందర్భాల్లో తాను నిరసనలు చేపట్టడంతో పాటు పలువురు అధికారులను ప్రశ్నించాల్సి వచ్చిందన్నారు. ఆ విషయాలను మనస్సులో పెట్టుకున్న అధికారులు ఇప్పుడు తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న బద్దం కృష్ణారెడ్డి వర్గీయులు ఇంటి వద్దకు చేరుకొని నిరసన తెలిపారు.

***తహశీల్దార్ రవి కుమార్ వివరణ***

తమకు ఎవరి మీదా కక్ష లేదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారమే పనులు చేస్తున్నాం. మార్క్ చేసినంత వరకు తొలగించుకునేందుకు సమయం ఇచ్చాం. అయినా తొలగించకపోవడం వలన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్వయంగా కూల్చేందుకు అధికారులు, సిబ్బందితో కలిసి తొలగింపు పనులు చేపట్టాం.

సూర్య

17-03-2024 ఆదివారం

# చలివేంద్రంను ప్రారంబించిన ఎస్ఐ ఆరుణ్ కుమార్



భువనగిరి మేజర్‌న్యూస్ఃఅమరజీవి పోట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని హైద్రాబాద్ చౌరస్తాలో వాసవి క్లబ్ యాదాద్రిభువనగిరి జిల్లా వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముక్య అతిధులుగా భువనగిరి పట్టణ ఎస్ఐ ఆరుణ్ కుమార్ మరియు వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ పాల్గోని ప్రారంబించారు. ఈ సందర్బంగా వారు మాటలాడుతు వేసవి తాపాన్ని తీర్చడానికి చేస్తున్న సేవ కార్యక్రమమును అందిస్తున్న వాసవి క్లబ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమములో అంతర్జాతీయ మాజీ అధ్యక్షులు ఆయిత రాములు, చలివేంద్రం దాత సోమ కృష్ణమూర్తి,క్లబ్ అధ్యక్షులు జీడిగం లక్ష్మయ్య, కోశాధికారి సోమ బనారస్ తదితరులు పాల్గోన్నారు.

# ఆర్ధిక సహాయం అందిస్తున్న సామాజీక వేత్త పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ 1వ వార్డుకు చెందిన కాలనీ పెద్ద మనీషి బందెల రెడ్డి అనారోగ్యంతో చనిపోవడంతో విషయంను తెలుసుకున్న "పోలిశేట్టి ఫౌండేషన్"అధినేత ,జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ పోలిశేట్టి అనిల్ కుమార్ తన వంతుగ ఆ కుటుంబ సభ్యులకు రూ॥10వేల ఆర్ధిక సహాయంను అందించినారు. వారికి అన్ని విధాలుగా ఆదుకుంటానని తెల్పారు. ఈ కార్యక్రమములో అభినేయ మల్లేశ్,పద్మరావు,శ్రీను,సాయి తదితరులు పాల్గోన్నారు.

# బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల కోసమే ఎంఎల్‌సి కవిత ఆరెస్టు డ్రామా ?



**– ఎం.డి లయిక్**

భువనగిరి మేజర్‌న్యూస్ఃరాబోవు పార్లమేంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి మరియు బీఆర్ఎస్ పార్టీలు కలసి ఆడుతున్న రాజకీయ డ్రామా అని కాంగ్రేస్ పార్టీ మాజీ మున్సిపాల్ కౌన్సిలర్ ఎం,డి లయిక్ ఆరోపించారు. ఈ సందర్బంగా మాటలాడుతు కవితను ఆరెస్టు చేయాలి అనుకుంటే కేసు నమోదు అయినప్పుడే ఆరెస్టు చేయాలి గాని పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆడుతున్న రాజకీయ బ్రోకర్ ఆట అని అన్నారు. నేడు దేశ వ్యాప్తంగా ముఖ్యమంగా తెలంగాణలో వస్తున్న కాంగ్రేస్ అదరణను చూసి రెండు పార్టీలు కలసి ఆరెస్టు డ్రామాను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. అయినప్పటికి రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన "ఆరు గ్యారంటి పథకాలను"అమలు చేయడం చేసి ఓర్వలేక పోతున్నాయని ఆరోపించారు. అదేవిదంగా రాహుల్ గాంధీ రెండవ భారత్ జోడో యాత్ర సక్సెస్ దిశలో ప్రయణించడం ,దానిని ప్రజల నుండి మరలించడానికి చేస్తున్న కుట్రలో భాగమేనని తెల్పారు. ఎవరు ఎన్ని అడ్డంకుటు సృష్టించిన కాంగ్రేస్ తూఫాన్‌లో కోట్టుకు పోవాల్సినదేనని తెల్పారు.

# వికసిత్ భారత్ ప్రచారంను నిర్వహిస్తున్న పడమటి జగన్‌మోహన్‌రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః గత 10 సంవత్సరాల కాలంలో కేంద్రంలోని బిజెపి నరేంద్రమోడీ పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమము మరియు అబివృద్ది పధకాలను వికసిత్ భారత్ పేరుతో భువనగిరి పార్లమెంట్ అభ్యర్ధి భూర నర్సయ్య గౌడ్‌ను అధిక మోజార్టీతో గెలిపించాలని కోరుతు,భువనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో పడమటి జగన్‌మోహన్ రెడ్డి ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో పలువురు బిజెపి నాయకులు పాల్గోన్నారు.

# పెంచికల్‌పాడు స్టేజీ వద్ద అండర్ పాస్ నిర్మించాలి

**– దయ్యాల నరసింహ**



భువనగిరి మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని పెంచికల్ పాడ్ గ్రామానికి పోవాలి అంటే స్దానిక ప్రభుత్వ ఐటిఐ బైపాస్ దగ్గర అండర్ పాస్ నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. ఈ సందర్బంగా ప్రభుత్వ ఐటిఐ దగ్గర సిపిఎం పార్టీ అద్వర్యంలో ధర్నా నిర్వహించి మాటలాడుతు జాతీయ రహదారి నుండి అనగా పెంచికల్‌పాడ్ రహదారి గుండ భువనగిరి మండలంలోని పలు గ్రామాలుకు,వలిగొండ మండలోనికి పలు గ్రామాలు,ఆత్మకూర్ మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు జరుగుతు ఉంటాయని తెల్పారు. ఇప్పటికే 45 మంది దాక చనిపోయారని తెల్పారు. గతంలో ఎంపి,ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చిన నేటికి అండర్ పాస్ నిర్మించలేదని అన్నారు. తక్షణమే అండర్‌పాస్ నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎల్లయ్య,వడ్డబోయిన వెంకటేశ్,లావుడ్య రాజు తదితరులు పాల్గోన్నారు.

# ప్రతిష్టా మహోత్సవాలకు అంకురార్పణ



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదండ రామాలయం పునః ప్రతిష్టా మహోత్సవాలను వేద పండితుల మంత్రోచ్చారణలతో అంకురార్పణ చేశారు. సకల దేవతామూర్తులను కోదండరామాలయంలో పునఃప్రతిష్టించనున్నారు. నాగుబండి రామ్మూర్తి నగర్‌లో ఏర్పాటుచేసిన యాగశాలలో ప్రకృతి పండితులు వేదఘోషతో పూజలను ప్రారంభించారు. ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా, రంగనాథ్, కమిటీ సభ్యులు వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, వెంపటి మధు, దంతాల నాగయ్య దమయంతి పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ నిర్మాణ స్థలిని పరిశీలిస్తున్న విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : త్వరితగతిన ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. మల్లాపురం పరిధిలోని ప్రతిపాదిత నిర్మాణ స్థలిని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎరుకల హేమేందర్ గౌడ్ తదితరులు విప్ వెంట ఉన్నారు.

# ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ మేజర్ న్యూస్ః చౌటుప్పల్ పట్టణ కేంద్రం తంగిడిపల్లి గ్రామంలోని డాక్టర్ ముస్కు మధుసూధన్ రె డ్డి స్టేడియంలో ప్రీమియంలీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పబ్బు రాజు గౌడ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా టోర్నమెంట్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ క్రీడా పోటీలను ఆరోగ్యకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, ఉబ్బు వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య, బొబ్బిళ్ల మురళి, కామిశెట్టి భాస్కర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, సందగళ్ల సతీష్ గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, రావుల స్వామి, సురిగి శ్రీనివాస్ గౌడ్, చింతల సాయిలు, ఆవుల యేసు, వాలికి దిలీప్, సుర్వి మహేష్ గౌడ్, కేతరాజు మహేష్, కేతరాజు శ్రీకాంత్ అబ్దుల్ సమద్, తదితరులు పాల్గొన్నారు.







# పది పరీక్షలు ఏర్పాట్లు పరిశీలన



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మార్చి 18నుండి 10పరీక్షలు జరుగుతాయి అని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. శనివారం చీఫ్ సూపరింటెండెంట్ సోమయ్య ఉన్న స్కూల్‌ను సందర్శించి ఆ యొక్క పాఠశాలలో ఉన్న రూమ్స్ బెంచ్‌లు మంచి నీరు సౌకర్యంలు, మౌలిక వసతులు పరిశీలన చేసి ఈ సందర్భంగా అయినా మాట్లుడుతూ పరీక్షలు కట్టు దిట్టంగా జరుపుటమని మాస్ కాపీ అవకాశం లేదని పరీక్షకు విద్యార్థులుముందుగా రావాలని 5నిముషాలు ఆలస్యం అయినా పరీక్షలు హాజరు కావాలని ఈ పరీక్షలు 18నుండి వచ్చే నెల 2వరకు ఈ పరీక్షలు జరుగుతాయి అని మొత్తం 19వేల 380మంది సుమారు హాజరు అవుతున్నారు. ఎవరికి ఏలాంటి లోటు పాట్లు లేకుండా చూస్తామని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు.

### గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి రాష్ట్రస్థాయి గ్రేస్‌బాల్ క్రికెట్ కప్

# ఫైనల్‌లో గజ్వేల్ లేవన్ స్టార్ట్ విజయం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : గొంగిడి మహేందర్ రెడ్డి యువ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి రాష్ట్రస్థాయి గ్రేస్‌బాల్ క్రికెట్ కప్ ఫైనల్‌లో గజ్వేల్ లేవన్ స్టార్ట్ విజయం సాధించింది. రన్నర్ అప్‌గా శ్రీనివాస్ పూర్ గెలవడం జరిగింది. మొదటి బహుమతికి ఒక లక్ష రూపాయలు నగదుతో పాటు ట్రోఫీని ఇవ్వడం జరిగింది. రెండవ బహుమతికి 50 వేలు నగదుతో ట్రోఫిని అందచేయడం జరిగింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రాజు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సురేష్, బెస్ట్ బోలర్ రమేష్ దక్కించుకున్నారు. గెలుపు పొందిన వారికి గొంగిడి మహేందర్ రెడ్డి సహకారంతో ఇట్టి బహుమతలు మహేందర్ రెడ్డి యువసేన అధ్యక్షులు తుర్కపల్లి మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్యా రవీందర్ నాయక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ బాబు, మల్లేష్, జహంగీర్, రవి, వినోద్, నవీన్, గణేష్, ఎర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నికపై సమావేశం

చిలుకూర్ మేజర్ న్యూస్‌: కలెక్టర్ ఆదేశానుసారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నికపై చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అధ్యక్షతన శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపిడీవో మాట్లాడుతూ గ్రామాలలోని సంఘ బృందాల అధ్యక్షురాలిని ఈ పాఠశాల చైర్మన్‌గా హెచ్. ఎమ్ కన్వీనర్‌గా ఆయా పాఠశాలల్లో తరగతికి ముగ్గురు చొప్పున పిల్లల తల్లులను కమిటీ మెంబర్లుగా



ఎంపిక చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎ,పి,ఎమ్ దుర్గా ప్రసాద్, ఎంపీవో ఇబ్రహీం, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిసిలు గురుమూర్తి స్వరూప, సంఘబందం అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా కత్తి రవీందర్ రెడ్డి



నాంపల్లి మేజర్ న్యూస్‌: నాంపల్లి మండల నూతన అధ్యక్షుడిగా కత్తి రవీందర్ రెడ్డి నియామకమయ్యారు. శుక్రవారం మాల్‌లో బిజ్వాల జగన్నాథం గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని కార్యకర్తలు అందరిని కూడా కలుపుకుని మండలంలో కాంగ్రెస్‌పార్టీ తిరుగులేని శక్తిగా తయారు చేయడంలో తాను నిరంతరం పనిచేస్తానని తన నియామకానికి తోడ్పాటు అందించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండలంలోని సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొని కత్తి రవీందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# మొదటి జాతీయ లోక్‌అదాలత్






నల్గొండ జిల్లా బ్యూరో: నల్గొండ జిల్లాలోని ఆయ కోర్టుల పరిధిలో శనివారం నాడు మొదటి జాతీయ లోక్ అదాలత్ జరిగినది. ఈ లోక్ అదాలత్‌ను నల్గొండ జిల్లా న్యాయ సేవ అధికారం సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా గల అన్ని కోర్టుల ప్రాంగణములలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు, రాజీకి అర్హమైన కేసులను కక్షిదారులు పరిష్కరించుకొని, తమ యొక్క విలువైన సమయాన్ని, డబ్బును ఆదాచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. దీప్తి మొదటి అదనపు జిల్లా జడ్జి బి. తిరుపతి, జి. సంపూర్ణ ఆనంద్, రెండవ అదనపు జిల్లా జడ్జి డి. దుర్గప్రసాద్, మూడవ అదనపు జిల్లా జడ్జి కే. కవిత, నాల్గవ అదనపు జిల్లా జడ్జి, మేజిస్ట్రేట్స్, న్యాయవాద సంఘం అధ్యక్షులు నేతి రఘుపతి, రవి కుమార్, కార్యదర్శి, న్యాయ సేవాధికారి సంస్థ నామినేటెడ్ సభ్యులు, ఇతర న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం, వివిధ శాఖల బ్యాంకు , బి.ఎస్.ఎన్.ఎల్. సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా 123 సివిల్ కేసులు, 4991 క్రిమినల్ కేసులు, 1,24,165 ప్రిలిటిగేషన్ కేసులను, మొత్తం 129279 కేసులు పరిష్కారమయినాయి. రూ. 6,09,31,576 బాధితులకు నష్టపరిహారంగా అందజేశారు.

# ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం

### చౌటుప్పల్ ముదిరాజ్ సంఘం నాయకులు

చౌటుప్పల్ మేజర్ న్యూస్‌: కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని, చౌటుప్పల్ మున్సిపాలిటీ



ముదిరాజుల సంఘం నాయకులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పురపాలక పరిధి పెద్దమ్మ దేవస్థానంలో ముదిరాజు సంఘం నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, చింతల సాయిలు, బొబ్బిళ్ల మురళి, ముదిరాజ్ సంఘం నాయకులు అన్నమోని గోవిందరాజు, బొబ్బిళ్ల శ్రీరాములు, పల్చం రవి, చంద్రయ్య, కుమారు, యాట ముత్యాలు, పాశం రామరాజు, భాను పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజుల పనికల్పించాలి

### ఫోటో అప్‌లోడ్ చేసే విధానాన్ని రద్దు చేయాలి



చిలుకూర్ మేజర్ న్యూస్‌: ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులను ప్రతి ఒక్కరికి 100 రోజుల పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజు అన్నారు. మండలంలోని కొమ్ముబండతండ గ్రామంలో శనివారం ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. తవ్వుతున్న కూలీల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి, ప్రతిరోజు కూలీ ఎంత వస్తుందని, ఎంత డబ్బులు ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడాదిలో కనీసం 100 రోజుల పాటు ఉపాధి కల్పించాలి, వలసలను నివారించాలి, గ్రామీణ ప్రాంతాల్లో పేదరికాన్ని పారదోలాలి అన్న సంకల్పంతో 2005లో నాటి ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించి రూ.275లు కూలీ వచ్చే విధంగా కూలీలతో పనులు చేయించాలని కోరారు. మారుమూల గ్రామాల సమీపంలో మొబైల్ సిగ్నల్ సరిగా లేకపోవడం వలన ఇబ్బందులు కలుగుతున్నందున పనిచేసే ప్రదేశం నుండి ఫోటో అప్లోడ్ చేసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేట్ శంకర్, మున్నా, విజయ్, జాను, ధరావత్ పంతులు, బానోతు ప్రసాద్, ఉపాధీ హామీ కూలీలు పాల్గొన్నారు.

# నీర్నేములలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నీర్నేములగ్రామంలో 15వ ఆర్థిక సంఘం మండల పరిషత్ (ఎంపీటీసీ)నిధుల నుండి నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, స్పెషల్ ఆఫీసర్ అంజిరెడ్డి, పంచాయతి కార్యదర్శి ఎదుగాని ఉపేందర్, తాజా మాజీ వార్డు సభ్యులు నాగటి మహేష్, చల్లమళ్ళ గోవర్ధన్ మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్, మాజీ వార్డు సభ్యులు నాగటి అంజయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అమర వీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

## – ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : దేశంకోసం ప్రాణాలర్పించిన సైనిక కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలకేంద్రంలో గత సంవత్సరం భారత్ చైనా సరిహద్దులో ప్రాణాలర్పించిన లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భాస్కర్‌రెడ్డి విగ్రహాఆవిష్కరణ, వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశసేవలో నిమగ్నమై విధి నిర్వహణలో అసువులు బాసిన వినయ్ భాస్కర్‌రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వీర మరణం పొందిన కల్నల్ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. విగ్రహావిష్కరణకు పూనుకున్న వినయ్ భాస్కర్ రెడ్డి తండ్రి ఉప్పల నర్సింహారెడ్డిని అభినందించారు. వీర సైనికుడి ఆశయాలకోసం ఎల్ల వేళలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైనిక సంక్షేమ అధికారులు వినయ్ భాస్కర్ కుటుంబానికి రావలసిన ప్రభుత్వ సౌకర్యాలు సకాలంలో వచ్చేటట్లు కృషి చేస్వాన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తల్లి ఉప్పల విజయలక్ష్మి, ఉప్పల స్పందనరెడ్డి, దంతపల్లి వంశీరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, ఎంపీటీసి సభ్యురాలు ఈదమ్మ యాదయ్య, సింగిల్ విండో ఛైర్మన్ గూదె బాల్‌నర్సింహ,పిఏసియస్ డౌరెక్టర్ మోకు మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు మర్రి భగవంతరెడ్డి, బైసు రాజేష్ పైలెట్, జూపల్లి శ్రీకాంత్, మండలానికి చెందిన నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు "ఆశీర్వాద పూజ"

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయండి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఈనెల 18 సోమవారం నాటి నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న దృశ్య, విద్యార్థులందరూ విజయవంతంగా పరీక్షలు పూర్తి చేయాలని ఉద్దేశంతో తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ( ట్రస్మా ) ఆధ్వర్యంలో నల్లగొండ లోని పానగల్లు ఛాయా సోమేశ్వరాలయం నందు ఘనంగా ఆశీర్వాద పూజను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, పదవ తరగతిలో విద్యార్థి సాధించిన మార్కులు ఉన్నత విద్యతోపాటు ఉద్యోగ అవకాశాల్లో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, అన్ని పరీక్షలకు అరగంట ముందు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రశ్నాపత్రమును ఒకటికి రెండుసార్లు విద్యార్థులు చదవాలని, అక్షర దోషాలు లేకుండా చేతిరాత చక్కగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే అంతిమ విజయం మీదే అవుతుందనితెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అసౌకర్యాలు కలవకుండా గాలి, వెలుతురు ఉండే విధంగా పరీక్షలు రాసే గదులను ఏర్పాటు చేయడమైనదని, వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులందరికీ మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఎక్కడా అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా అన్ని పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. తదుపరి విద్యార్థులకు హాల్ టికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి.వి. రావు, ట్రస్మా రాష్ట్ర నాయకులు గంట్ల అనంతరెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, ట్రస్మా జిల్లా కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, ఎం.డి. అజీజ్, గొట్టిపర్తి చంద్రశేఖర్, పాముల అశోక్, హాలియా శ్రీనివాస్, అరోరా వెంకట్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, మహేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నుల పంపిణీ





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : దీనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ గుండు శామ్యూల్, రీబ్కా, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, కృష్ణారావు, పాస్టర్లు సురేష్, దానియేలు పాల్గొన్నారు.

**భువనగిరి :** మండల పరిదిలోని కూనూరు గ్రామములోని జిల్లా ప్రజా పరిషత్



ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్దులకు గ్రామాన్నికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాశం మహేష్ తన వంతు సహయంగా విద్యార్దులకు పరీక్ష ప్యాడ్స్‌ను అందించారు. ఈ సందర్బంగా మహేష్ మాటలాడుతు విద్యార్దులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను భాగా చదివి, మంచిగా పరీక్షలు రాసి ఉన్నత చదువులకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమములో ప్రదాన ఉపాధ్యాయులు వీర్య నాయక్, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

## జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు

నడిగూడేం,మేజర్‌న్యూస్:కోదాడ అభివృద్ది ప్రధాత ఎమ్మేల్యే పద్మావతి,జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు మంజూరు చేసిన నిధులతో కస్తూరీ భా పాఠశాల నుండి పోలీస్ స్టేషన్ వరకు చేపట్టిన సీసీ రోడ్డు పనులకు జడ్పీటీసీ బాణాల కవితా నాగరాజు ,ఎంపీటీసి గుండు శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసి వెంకట్ రెడ్డి,కాసాని వెంకన్న,గుండు విజయ రామారావు,నాగవరపు రాము,కాసాని శివ కృష్ణ,పల్లపు తిరుమలి,గుంజా తిరుమలేష్,బాణాల సతీష్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## పులిహోర ప్రసాదంలో

# ఎలుక పడిందని వచ్చిన వార్తల్లో ఏలాంటి నిజం లేదు

## దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రిశ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం కొన్ని పత్రికల్లో, సోషల్ మీడియాలో స్వామివారి పులిహోర ప్రసాదంలో ఎలుక పడిందని వచ్చిన వార్తల్లో ఏలాంటి నిజం లేదు అని దేవాదాయశాఖ అడిషనల్ కమీషనర్ కృష్ణవేణి తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు నేను యాదాద్రికి వచ్చి ప్రసాదాల తయారీ కేంద్రంతోపాటు కొండ పై పలు ప్రదేశాలు సందర్శించి చూశామని ఎవరైతే భక్తులు ప్రసాదం కొనుగోలు చేసిన వారు ఉన్నారో వారు కూడా అధికారులకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. కాబట్టి ఇది సోషల్ మీడియాలో వచ్చిన వార్త మాత్రమేనని ఇందులో నిజం లేదని తెలిపారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్న దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ వీరి వెంట ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహామూర్తి ఆలయ ఈవో ఎం. రామకృష్ణారావు, డిఇఓ డి. భాస్కర్ శర్మ, సూపర్డెంట్ రాజన్ బాబు తదితర సిబ్బంది ఉన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



శాలిగౌరారం మేజర్ న్యూస్ః పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన మేడి అంజమ్మకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఎమ్మెల్యే మందుల సామెల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నాడని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అత్యధికంగా సీట్లు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మంగదుడ్డ శ్రీనివాస్ యాదవ్, బెల్లి వీరభద్రం, భూపతి వెంకన్న, దేవరకొండ జయరాజ్, దేవరకొండ శంకర్, రాపర్తి వెంకటేష్, మేడి నాగరాజు, వేముల గోపి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

## ఎస్.ఐ అజయ్ కుమార్

నడిగూడేం,మేజర్‌న్యూస్:పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని ఎస్.ఐ జి అజయ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని బాలికల ఉన్నత పాఠశాల లో ఏనుగుల విజయ్,పందిటి నవీన్ కుమార్ ల సార్థిక సహాకారంతో సమకూర్చిన పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్దులు దాతల సహాకారం సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ భాస్కర్,ప్రధానోపాధ్యాయులు శ్రీకళ, ఏనుగుల వినయ్, పందిటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలతో అనర్థాలు

## - కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : బాల్య వివాహాలతో అనర్థాలు ఉన్నాయని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా ప్ర.ప సమావేశ మందిరంలో 5వ స్థాయి సంఘం అధ్యక్షులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే గుడ్లను, పాలు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని సంబంధించిన అధికారులకు సూచించారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోని గ్రామాలలో బాల్య వివాహాల మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. శిశు గృహాలో ఉన్న శిశువులను ఆరోగ్యంగా ఉండేలా సంరక్షణలో ఎలాంటి అవాంతరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడి సెంటర్ లలో 6 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు పిల్లలకు బాల అమృతం సరైన సమయంలో ఇచ్చి వారి ఎదుగుదలకు అందరు సహాకరించాలి. సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం జడ్పీటిసి ధనవత్. భారతి, చందంపేట జడ్పీటిసి బుజ్జి, బిడబ్ల్యుఓ సక్కుబాయి, సి.డి.పి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు బాలింతలకు ప్రొటీన్లతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలి

## – ఎంపీటీసీ భీమనపల్లి సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : గర్భిణీ స్త్రీలు బాలింతలకు ప్రొటీన్లతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలి అని ఎంపీటీసీ భీమనపల్లి సైదులు అంగన్వాడీ సిబ్బందిని కోరారు. శనివారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఒకటవ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ చిరు ధాన్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి అని సూచించారు. దీంతో వారు మంచిగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సిరి దాన్యల ప్రాధాన్యత, అకుకూరలు, పండ్లు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని కోరారు. చిన్నారులకు అధిక ప్రోటీన్లతో కూడిన పౌష్టిక ఆహారంను అందించాలన్నారు. ఐదేళ్లు లోపు చిన్నారులను అందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మంజుల, సుజాత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సినీ యాంకర్ సుమ కనకాల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి







భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని కనుముకుల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ 21వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవాన్ని దేవాలయ నిర్మాణ కర్తలు, నిర్వాహకులు, జడ్పీటీసీ కోట మల్లారెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణతో మంగళ వైయిద్యాలతో కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సినీ యాంకర్ సుమ కనకాల మరియు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తలంబ్రాలను సమర్పించారు. అనంతరము దేవాలయ ప్రాంగణంలో కోట అభిలాష్ రెడ్డి శ్రీజ దంపతుల సహకారంతో నిర్మించిన కోనేరు (పుష్కరిణి )ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పగిళ్ల సుధాకర్ రెడ్డి, రావుల శేఖర్ రెడ్డి మరియు ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు గట్టు పాండురంగారెడ్డి, అధ్యక్షుడు పాక నరసింహ యాదవ్, ఉపాధ్యక్షుడు రంగ మధు, సభ్యులు కోట భూపాల్ రెడ్డి, కోట రంగారెడ్డి, కోట అజిత్ రెడ్డి, కట్కూరి వెంకటేష్, నూకల శేఖర్ యాదవ్, మట్టిపల్లి లింగస్వామి యాదవ్, ఐలయ్య యాదవ్, ముటుకులోజు వేణుగోపాల చారి, నెలికంటి లింగస్వామి యాదవ్, ముదిగొండ రాములు, చుక్క యాదయ్య, మంచాల నవీన్, దేవరకొండ బాలా చారి, బోయపల్లి పాపిరెడ్డి, చుక్క జంగయ్య, ఒంటెద్దు ప్రసాద్, కోట సత్తిరెడ్డి, కూసుకుంట్ల రమేష్ రెడ్డి, మహేష్ యాదవ్, కళ్యాణ కర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామాజీపేటలో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మహిళలు స్వయం ఉపాధిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని రామాజీపేట మాజీ సర్పంచ్ మొగిలిపాక తిరుమల పిలుపునిచ్చారు. శనివారం గ్రామంలో ఆరుట్ల రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి రామానంద తీర్థ రూరల్ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్, ఉచిత టైలరింగ్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి ఎం. నరేష్, మాజీ ఉప సర్పంచ్ మొగిలిపాక శంకర్, నాయకులు కొక్కండ యాదగిరి, కుండె సిద్ధులు, జాగిల్లపురం ఆంజనేయులు, కోల మల్లేష్, మొగిలిపాక వాణి, వీబీకే టీ.అనురాధ, కరోబార్ నమిలె నర్సింహులు, ట్రైనర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల పలువురు కమ్మ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి, మాజీ ఎంపీ రేణుకా చౌదరి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నాయకులు ఎర్నేని బాబు, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, ముత్తినేని సైదేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, ముత్తవరపు రామారావు, సజ్జా రామ్మోహన్‌రావు, యర్రవరం పీఏసీఎస్ ఛైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కృష్ణారావు, గోవిందరావు, పుల్లయ్య, సాదినేని అప్పారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# దళిత కార్యదర్శిపై దామరచర్ల మాజీ ప్రజా ప్రతినిధి ప్రతాపం



దామరచర్ల మేజర్ న్యూస్ః శనివారం దామరచర్ల మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నార్కెట్‌పల్లి–అద్దంకి హైవే రహదారిపై ధర్నా దామరచర్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కావాలని రాజకీయ కోణంలో ట్రాన్స్‌ఫర్ చేయటం కోసం రాజకీయ ఎత్తులు చేయడం జరుగుతుంది. కేవలం వాళ్ల రాజకీయ లబ్ధి కోసం ఒక దళితుడిపై జిల్లాలో ఎక్కడ లేని విధంగా మరియు మండలంలో ఎక్కడలేని విధంగా కావాలని ట్రాన్స్‌ఫర్‌లు చేయడం తగదని దళసంఘాల ఆధ్వర్యంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకోకసారి పునరావృతం అయితే పరిణామాలు వేరేవిధంగా ఉంటాయని వాళ్లు హెచ్చరిస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఎస్పి వ నపర్తిలో ఇంచార్జీ మచ్చ ఏడుకొండలు మాదిగ, దళిత సంఘాల నాయకులు ఆకారపు గోపాల్ మాదిగ, కొమ్ము దాసు మాదిగ, డిఎస్పీ మండల అధ్యక్షులు గద్దల సైదులు మహారాజు, తెలంగాణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దల సత్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రావులపాటి శ్రీనివాస్ మాదిగ, వాడపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వట్టెపు మధు మాదిగ, ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షులు కోట సంజీవ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కోట చంద్రబాబు మాదిగ, ఎన్ మనోజ్ మాదిగ, డీఎస్పీ మండల నాయకులు గద్దల దేవేందర్ మహారాజు, బైరం శ్రీను, పాకగోపి, బైరం సైదులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యద ర్శి సందాల శుభయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి చెందిన వెంకటేశ్వర్లకు ఘన సన్మానం



చౌటుప్పల్ మేజర్ న్యూస్ః చౌటుప్పల్ మున్సిపాలిటీలో వర్క్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న వి. వెంకటేశ్వర్లు సహాయ ఇంజనీర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి బాబా షరీఫ్, సిపిఎం నాయకులు దండ అరుణ్ కుమార్, టీఆర్ఎస్ నాయకులు బొడిగె బాలకృష్ణలు, వెంకటేశ్వర్లను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం



హాలియా, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల శిల్గాపూర్ నందు విద్యార్థులే అధికారులు, ప్రజా ప్రతినిధులుగా స్వపరిపాలనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంఈఓ తరి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా యంఈఓ మాట్లాడుతూ విద్యార్థులచే స్వపరిపాలన నిర్వహించడం వల్ల వారిలో భవిష్యత్తుపై పట్టుదల పెరిగి, ఉన్నతంగా ఆలోచించి, చదవడానికి వీలు ఉంటుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టెబోయిన సైదయ్య మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి భవిష్యత్తు వారదులు కాబట్టి, వారిచే ఒక్కరోజు స్వపరిపాలన చేయించడం ద్వారా వారిలో ఆయా అభిరుచులు, నైపుణ్యాలు వెలికితీసి, వారిలో ఉన్నతమైన విద్య పట్ల ఆసక్తి కలిగించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు విఘ్నేష్ ముఖ్యమంత్రిగా, రాజేశ్వరి విద్యాశాఖామంత్రిగా, అనూష జిల్లా కలెక్టర్‌గా, నిఖిల్ డిఈఓగా, ప్రియదర్శిని యంఈఓగా, నిహితశ్రీ యంఆర్‌ఓగా, యశ్వంత్ యంపిడిఓగా, శ్రీలక్ష్మి యంఎన్‌ఓగా, ఉపాధ్యాయులుగా వినీల, పావని, ప్రణీత్, మనోజ్, ఉమశ్రీ తదితరులు నటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివప్రసాద్, ఎరనాగుల సైదులు, శిరీష, కల్పన, వసంత తదితరులు పాల్గొన్నారు.

# తంగెళ్ల పెద్ద లక్ష్మయ్య మరణం బాధాకరం

## - ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం, హరిజనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తంగేళ్ళ పెద్ద లక్ష్మయ్య రెండు రోజుల క్రితం చింతపల్లి సమీపంలో నాగార్జున సాగర్ రహదారి పైన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స నిమిత్తం హైదరాబాద్ హాస్పిటల్‌కి తరలించగా నిన్న సాయంత్రం చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హరిజనపురంలో పెద్ద. లక్ష్మయ్య పార్దివదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. చింతపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపీటీసీలు కొండల్ యాదవ్, గిరి, జిల్లా నగేష్ తదితరులు ఉన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఏఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# కవిత అక్రమ అరెస్టును ఖండించిన బీఆర్ఎస్ నాయకులు



భువనగిరి మేజర్‌న్యూస్ఃఎంఎల్‌సి కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ పిలుపులో భాగంగా యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమములను నిర్వహించారు.అ కార్యక్రమము స్దానిక ప్రిన్స్ చౌరస్తాలో జరిగినది.ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణరెడ్డి,జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,కొలుపుల అమరేందర్,అంజనేయులు,బీరు మల్లయ్య,పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్,ప్ట్టణ అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

**నల్గొండ టౌన్ :** ఎన్నికల నోటిఫికేషన్ సమయంలో తెలంగాణ ఆడబిడ్డను కావాలనే



బిజెపి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందని కంచర్ల భూపాల్ రెడ్డి మండిపడ్డారు. కవిత అరెస్టును నిరసిస్తూ నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈడీ అధికారులు ఎన్నిసార్లు పిలిచినా కూడా విచారణకు సహకరించిన కవితను అరెస్టు చేయమని చెప్పి ఎలా అరెస్టు చేశారని ఆయన ప్రశ్నించారు. ఈడీ అధికారులకు దమ్ముంటే మొదటగా మోదీని అరెస్టు చేయాలని, కార్పొరేట్ సంస్థల అధిపతి అయిన అదానికి శ్రీలంకలో దాదాపు ఐదారు వేల కోట్ల కాంట్రాక్టు ఇప్పించినందుకు మోడీని అరెస్టు చేయాలని ఈ విషయాన్ని స్వయంగా ఆ దేశ అధ్యక్షుడే చెప్పాడని ఆయన అన్నారు. జాతీయ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కై కవితను అరెస్టు చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఎన్ని కుట్రలు కుతంత్రాలకు బరితెగించిన కూడా ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి గారు, కనగల్ ఎంపీపీ కరీం పాషా, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, కటకం సత్తయ్య గౌడ్, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్లు యామ దయాకర్, గణేష్, పిఏసిఎస్ ఛైర్మెన్ వంగాల సహదేవరెడ్డి నాగరత్నం రాజు, కో ఆప్షన్ సభ్యులు జలాలుద్దీన్ రంజిత్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నలగొండ తిప్పర్తి కనగల్ మండల అధ్యక్షులు దీప వెంకటరెడ్డి రవీందర్ రెడ్డి అయితగోని యాదయ్య, వనపర్తి నాగేశ్వరరావు, లొడంగి గోవర్ధన్, బకరం వెంకన్న, సందినేని జనార్దన్ రావు మెరుగు గోపి అవినాష్, మహిళా నాయకులు కొండ స్వరూప, నర్రి రేణుక, వనపర్తి జ్యోతి తదితర మండల గ్రామ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం యాదగిరిగుట్ట స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. తక్షణమే కవితను విడుదల చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కొంతమేర ట్రాఫిక్ జామ్ జరిగింది. పోలీసులు వచ్చి నిరసనకారులను అక్కడి నుంచి పంపించి వేశారు.ఈడి ఎమ్మెల్సీ కవితను విడుదల చేయని పక్షాన, పెద్ద ఎత్తున ఉద్యమాలు, ధర్నాలు కొనసాగిస్తామని బీఆర్ఎస్ శ్రేణులు తెలిపారు.



**భూదాన్‌పోచంపల్లి :** కేంద్ర ప్రభుత్వము ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమ



అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారము భూదాన్‌పోచంపల్లిలోని నేతాజీ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయకుమార్, కుడికాల అఖిల బలరాం, నాయకులు రావుల శేఖర్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, చిలువేరు బాల నరసింహ, నోముల మాధవరెడ్డి, గుడిగంటి మల్లేష్ గౌడ్, చేరాల నరసింహ, సుర్వి కాటంరాజు, చింతకింది కిరణ్, అంకం యాదగిరి, కలుకూరి శ్రీకాంత్, నోముల ఉపేందర్ రెడ్డి, కొమ్ము శ్యాము, జింకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమమని,







సుప్రీ కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా ఈడీ సోదాలపేరుతో అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా దేవరకొండ పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటున్న మోడీ ప్రభుత్వం అని ఆయన అన్నారు. రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్ని రోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ తీరా లోక్‌సభ ఎన్నికలకు ముందు అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం రాజకీయ కక్షలకోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు. ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు. ఈ వ్యవహారంపై న్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు. కవితని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి, రాజినేని వెంకటేశ్వర రావు, రమావత్ దస్రు నాయక్, పిఎసీఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్కమల్ల బాలయ్య, చంద్రమౌళి, హరికృష్ణ, వెంకటేష్. దిప్ల, నజీర్, ప్రవీణ్, శ్రీను, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ ల మ్యాచ్ ఫిక్సింగ్ లో భాగమే ఎమ్మెల్సి కవిత అరెస్టు..కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్

**నడిగూడెం :** బీఆర్ఎస్,బీజేపీ ల మ్యాచ్ ఫిక్సింగ్ లో భాగమే ఎమ్మెల్సి కవిత అరెస్టు అని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు.శనివారం మండల కేంద్రం లో విలేఖరుల సమావేశం లో మాట్లాడారు.ఎన్నికల్లో లబ్ధి పొందడానికే కవిత ను అరెస్టు చేసారని వారి మ్యాచ్ ఫిక్సింగ్ ను తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు.తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ 12 ఎంపీ స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు.మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి లసహాకారం తో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు.

**హాలియా :** నల్గొండ జిల్లా హాలియా లోలిఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా.



బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు శనివారం హాలియా పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో మిర్యాలగూడెం రోడ్డు నుంచి ప్రధాన సెంటర్ వరకు బైకులపై నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన సెంటర్లో రోడ్డుపై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు నిరసిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామీకం. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారు. కవితక్క అరెస్టు తీరును రాష్ట్ర ప్రజలంతా తప్పు పడుతున్నారు. లికవితక్క అరెస్టుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తాంకేంద్ర ప్రభుత్వం ఈడి (ఫోర్స్ మెంట్ డైరెక్టర్) ను తన సొంత జేబు సంస్థలా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుంది. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ కు ఒకరోజు ముందే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ చేయడం బిజెపి పార్టీ దగా కోరు, దిగజారుడు రాజకీయానికి నిదర్శనం.ఎమ్మెల్సీ కవితక్క అరెస్టు సాకుతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను తప్పుదోవ పట్టించి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, నాయకులు బిక్ష్య నాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ జవాజి వెంకటేశ్వర్లు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఊర్లుగొండ వెంకటేశ్వర్లు, సురబి రాంబాబు,ఎంపీటీసీ బత్తుల నరేందర్,యూత్ అధ్యక్షుడు సైదా చారి, బందిలి సైదులు, దుర్గారావు, మాతంగి కాషయ్య, బూడిద హరికృష్ణ,మెరుగు రామలింగయ్య, కృష్ణ రెడ్డి,రమేష్ నాయక్, రావులపాటి యల్లయ్య,శ్రీకర్ నాయక్,బూడిద శేఖర్,పెరుమాళ్ళ రాంబాబు,కొత్తపల్లి శ్రీను, కార్తీక్, రతన్, శంకర్, రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటుచేసి క్యాబినెట్‌లో ఆమోదం పొందడానికి కృషిచేసిన, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రబాకర్, దూదిల్ల శ్రీధర్ బాబు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలకు, యాదాద్రి భువనగిరి జిల్లా పెరిక కుల అధికార ప్రతినిధి కోట సుధాకర్ జిల్లాలోని పెరిక కులస్తు"ల అందరితరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద పెరిక కులస్తు"ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డికీ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గోదాసు సుగ్రీవులు, గోదాసు పృధీరాజ్, బాల్తు నాగయ్య, ముత్తినేని మల్లేశం, ఉగ్గె రాజేష్, గోదాసు శ్రీమన్నారాయణ, కోట నరేందర్, రవి, కానుగంటి మునిశ్వర్, మలిషెట్టి బుర్రి ఉపేందర్, మహేష్, సతీష్ గట్కు రాములు, శ్రీనివాస్, నవీన్, గోదాసు శ్రీనివాస్, లెంకల శ్రీనివాస్, ఉప్పల సత్యనారాయణ, కండె పరశురాములు, కొక్కు అజయ్, గోదాసు సాయిశ్వర్, సాయి పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కూతాడి సురేష్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జండగెను శనివారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఎరుకల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్. అనంతరం వారికీ మే 22,23, తేదీలలో జరిగే ఎరుకల నాంచారమ్మ జాతర విషయమై కలెక్టర్‌నీ కలిసి భూదాన్‌పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో ఎరుకల నాంచారమ్మ జాతరకు ప్రభుత్వం నుండి వచ్చే 5 లక్షల నిధులను విడుదల చేసి జాతర నిర్వహించాలని, నాంచారమ్మ గుడికి సంబంధించి పిల్లాయిపల్లి గ్రామ చివర నుండి నాంచారమ్మ గుడి వరకు సిసి రోడ్డు సాంక్షన్ చేయాలని, జాతర నిర్వాయించే మూడు రోజులకు గాను విద్యుత్ సంబంధించి ట్రాన్స్ఫరము ఏర్పాటు చేయాలని అత్యవసర వైద్య సేవలను జాతరకు వచ్చే భక్తుల కు వేసవి కాలం దృష్ట్యా మంచినీరు అందించాలని కోరడం జరిగింది. అందుకు కలెక్టర్ స్పందించి అతి త్వరలో నాంచారమ్మ గుడిని సందర్శించి అక్కడి సమస్యలు మరియు సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తానని అలాగే జాతర సంబంధించి అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరి, పిల్లాయిపల్లి గ్రామ శాఖ తెలంగాణ ఎరుకల సంఘం అధ్యక్షులు కుతాటి యాదగిరి, పిల్లాయి పల్లి గ్రామ కార్యదర్శి కుతటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే

# వడ్డెర వృత్తిదారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### బోదాసు వెంకటేష్



చౌటుప్పల్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బోదాసు వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో వడ్డెర సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బోదాసు వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం 16 కులాలకు కార్పోరేషన్ ఏర్పాటు చేసింది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ మెనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి కార్పోరేషన్ ఏర్పాటు చేయడంలో విఫలమయిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో వడ్డెర కుల వృత్తిదారులకు ఎలాంటి కార్పోరేషన్ ఏర్పాటు చేయకపోవడమే కాక కుల వృత్తిదారులకి సంబంధించిన నిధులు కూడా కేటాయించ కపోవడంతో విసుగుచెంది ఓడించారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెర కుల వృత్తిదారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి వడ్డెర కుల వృత్తిదారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ముద్దంగుల రవి, అలకుంట్ల రాములు, బోదాసు నరసింహ, గండికోట రామరాజు, కుంచపు శ్రీను, శివరాత్రి పవన్, బోదాసు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కవిత అరెస్ట్ దుర్మార్గపు చర్య

### జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి గౌడ్

గుండాల మేజర్ న్యూస్: భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయడం దుర్మార్గపు చర్య అని ఉమ్మడి యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం స్వయం ప్రతిపత్తిగా వ్యవహరించాల్సిన ఈడీ, ఐటి లాంటి అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్ష నాయకులపై దాడులను



చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడటం సరికాదన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం పేరిట 4 గంటల పాటు ఎమ్మెల్సీ కవిత ఇంట్లో సోదాలు నిర్వహించి అనంతరం ఆమెను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకే శుక్రవారం కవితను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

# నూతన అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సామేల్






తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నూతన అంబేద్కర్ భవనాన్ని శాసనసభ్యులు మందుల సామెల్ శనివారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ అంబేద్కర్ దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం కృషి చేసినాడు అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అని కొనియాడినారు. అతని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరినారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ రమణారెడ్డి, మండల పంచాయితీ అధికారి బీమ్ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగర గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, రాంబాబు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ జన్మదిన వేడుకలు

బీబీనగర్,మేజర్,న్యూస్: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,జనహృదయ నేత పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ఘనంగా నిర్వహించారు.శ్యామ్ గౌడ్ చేత కేక్ కట్ చేయించి శాలువతో ఘనంగా సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్యామ్ గౌడ్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,రాజకీయంగా మరింతగా ఎదిగి భవిష్యత్తులో ఉన్నత పథవులు పొంది ప్రజా సేవకు అంకితం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పంజాల రామాంజనేయులు గౌడ్,గోళి నరేందర్ రెడ్డి,పీఎసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,నాయకులు గడ్డం బాల్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,బద్దం వాసుదేవ రెడ్డి,బెండె ప్రవీన్,సామల వేణు, నరేష్ ,టంటం రఘు,సామల ప్రవీన్ రెడ్డి,తాళ్ల జంగయ్య గౌడ్,రవి, సంతోష్, సతీష్ నాయక్,రాజేందర్ నాయక్,రాములు నాయక్,పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప్పలాంచి శ్రీకాంత్,సదానందర్ గౌడ్,ప్రదీప్ గౌడ్,అల్వ గోపాల్,పల్ల భాస్కర్ రెడ్డి, రక్తని కృష్ణ,శ్రీకాంత్ గౌడ్,చంద్రయ్య,రాళ్లబండి నర్సింగ్ గౌడ్, మహేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.



# దాతలు ముందుకు రావడం అభినందనీయం

### చైర్మన్ గోపాల్




చింతపల్లి, మేజర్‌న్యూస్ : గొడకొండ్ల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ అంగరేకుల గోపాల్ అన్నారు. గోడకొండ్ల గ్రామానికి చెందిన బాజపల్లి నిరంజన్ గౌడ్ దేవాలయంలోని తలుపులకు రంగులు వేయుటకు శని వారం ముందుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో లిఆలయ ధర్మకర్తలు ఇడుకుల్ల సుచిత్ర రామ్మోహన్, వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ, గ్యార ఉమా యాదయ్య, ముడిగ మల్లేశ్, పాలకుర్ల కృష్ణ, సురిగి వెంకటయ్య, సెల్వరాజ్ దంపతులు తదితరులు పాల్గొన్నారు. వేణుగోపాల్ స్వామి దేవాలయంలో సెల్వరాజ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజీమార్గంలో సమస్యల పరిష్కారం శాంతి భద్రతలకు సూచిక

### ఏ.ప్రదీప్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాజీమార్గంలో సమస్యల పరిష్కారం శాంతిభద్రతలకు సూచిక అని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ చందనాలు అన్నారు. మెగా లోకదాలతో భాగంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో కార్యక్రమానికి ప్రారంభానికి ముందు జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, సివిల్, క్రిమినల్, ఏ కేసులు ఐన పరిష్కారం ఇరు పార్టీలు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవచ్చని తద్వారా గ్రామాల లో శాంతిభద్రతలు నెలకొంటాయని వారు అన్నారు. లోకదాలత్‌లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, అందరు కూడా కృషి చేయాలని, వారు కోరారు. కక్షిదారులు కోర్టును సంప్రదించి వారి సమస్యలు పరిష్కరించుకోవాలని, జడ్జిలు ఏ ప్రదీప్, చందనాలు అన్నారు. ఈసందర్భంగా 1115 కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శోభన్ బాబు, జినుకల ప్రభాకర్, నకరకంటి మొగులయ్య, బి డేవిడ్ ,మామిడి వెంకట్ రెడ్డి, యాదసు యాదయ్య, దినేష్, సత్తయ్య, పోలీస్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ. మల్లయ్య, కోర్టు సూపర్డెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, మండల లీగల్ సర్వీస్ అథారిటీ కమిటీ బి.సాయిదీప్, కోర్ట్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.